


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 20- జనవరి- 2025









RAMBABU MEDIA HOUSE

Complete Cinema Package

WITH BEST PRICE

POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM



rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

amazon prime video | hungama | MX PLAYER | airtel xstream | Vi

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA MOTION PICTURES | URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM





www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper






ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 20- జనవరి- 2025


## మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ #VT15 అనౌన్స్‌మెంట్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా, ఆయన 15వ సినిమా (#VT15) అధికారికంగా ప్రక టించారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందే ఈ ఇండో-కొరియన్ హర్రర్ కామెడీ చిత్రాన్ని UV క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ కలిసి నిర్మిస్తున్నారు. When haunting turns hilarious ట్యాగ్‌లైన్‌తో ఆసక్తిని రేకెత్తించిన ఈ ప్రాజెక్ట్‌లో వరుణ్ తేజ్ విభిన్న పాత్రలో కనిపించనున్నాడు. ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, చిత్ర నిర్మాణం మార్చిలో ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ ప్రకటిస్తారు.



## మోడ్రన్ లుక్‌లో వమికా గబ్బి

## ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ 'ప్రేమంటే'



ప్రియదర్శి, ఆనంది జంటగా నటిస్తున్న 'ప్రేమంటే' చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సినిమా ద్వారా నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. రానా క్లాప్‌తో ప్రారంభమైన ఈ చిత్రం 'థ్రిల్లు ప్రాప్తిరస్తు' ట్యాగ్‌లైన్‌తో ఆసక్తిని పెంచింది. సంగీతం లియోన్ జేమ్స్, సినిమాటోగ్రఫీ విశ్వనాథ్ రెడ్డి అందిస్తున్నారు.

## ఏకకాలంలో తొమ్మిది సినిమాలు!



సీనియర్ నటుడు వీకే నరేష్ తన సినీప్రయాణంలో 52 ఏళ్లను పూర్తి చేసుకున్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'వృత్తిపట్ల అంకితభావం, క్రమశిక్షణ వల్లే ఇది సాధ్యమైంది' అన్నారు. 2025 తన కెరీర్‌లో బిజీయెస్ట్ ఇయర్ అవుతుందని, తొమ్మిది సినిమాలు ఏకకాలంలో చేస్తున్నట్లు తెలిపారు. లీడ్ రోల్స్‌తో పాటు శర్వానంద్, నారా రోహిత్, రవితేజ సినిమాల్లో నటిస్తున్నారని చెప్పారు. విజయనిర్మల బయోపిక్ చేయాలని కోరిక వ్య క్తం చేశారు. తన తల్లి విజ యనిర్మలకు పద్మ అవార్డు రాక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి అవార్డు కోసం ప్రయత్నిస్తానని నరేష్ తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న 'సంక్రాంతికి వస్తున్నాం' టీమ్

దిల్ రాజు నిర్మించిన సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న విడుదలై సూపర్ హిట్‌గా నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్యా రాజేశ్ కీలక పాత్రల్లో నటించారు. ఈ విజయాన్ని జరుపుకునేందుకు చిత్రబృందం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం అభిమానులు చిత్ర బృందంతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.



## గాంధీ తాత చెట్టు నుంచి ధగడ్ పిల్ల లిరికల్ వీడియో సాంగ్ విడుదల

సుకుమార్ కుమార్తె సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించిన గాంధీ తాత చెట్టు జనవరి 24న ప్రపంచవ్యా ప్తంగా విడుదలవుతోంది. పద్మావతి మల్లాది దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్



లో ప్రశంసలు పొందిన ఈ చిత్రం, సుకృతి వేణికి ఉత్తమ బాల నటిగా అవార్డు అందించింది. మహాత్మ గాంధీ సిద్ధాంతాలను నమ్మి తన ఊరిని కాపాడే 13 ఏళ్ల అమ్మాయి కథగా ఈ సినిమా నిలుస్తుంది. "ధగడ్ పిల్ల" పాట, ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుం టూ విడుదలపై ఆసక్తి పెం చాయి.